క్లుప్తంగా

కుమారస్వామికి విశేష పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల ఆలయ ప్రాంగణంలోని కుమారస్వామి ఉపాలయంలో మంగళవారం సందర్భంగా అర్చకులు విశేష క్రతువులను నిర్వహించారు. కుమారస్వామికి అభిషేకము, సుబ్రహ్మణ్య, అష్టోత్తరము చేసిన అనంతరం స్తోత్రపారాయణాలు చేశారు. స్వామివారికి పంచామృతాలు, వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు.

భోజనం రుచికరంగా వండాలి

కొత్తపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా వడ్డించాలని ఎంపీడీఓ మేరి సూచించారు. మంగళవారం ముసలిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని రుచిచూశారు. గుడ్లనాణ్యతను పరిశీలించారు. అదేవిధంగా గ్రామ సచివాలయాన్ని, శివపురం సచివాలయాన్ని సందర్శించారు. నేడు శివపురంలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వన్యప్రాణులను వేటాడితే జైలుకే



సిద్ధాపురంలో అటవీశాఖ అధికారుల ర్యాలీ

ఆత్మకూరురూరల్: వన్యప్రాణులను వేటాడినా, వాటి మాంసాన్ని ఎవరైనా కొనుగోలు చేసి తిన్నా చట్ట ప్రకారం అదుపులోకి తీసుకుని జైలుకు పంపుతామని బైర్లూటి ఎఫ్ఆర్ఓ రామకోటి హెచ్చరించారు. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆత్మకూరు అటవీ డివిజన్ లోని సిద్ధాపురం గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వన్యప్రాణులనే కాకుండా అడవిలో వృక్షాలను నరకడం, నిప్పు పెట్టడం వంటివి కూడా శిక్షార్హమైన నేరాలేనని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓలు పట్టాభి, దొరస్వామి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

12 మందిపై బైండోవర్ కేసులు

కొత్తపల్లి: మండలంలోని ఎర్రమఠం సచివాలయం పరిధిలో 12 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ హుస్సేన్ బాషా మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలోని జానాలగూడెం, బలపాలతిప్ప, సిద్ధేశ్వరం గ్రామాలకు చెందిన ఇరువర్గాల వారు కృష్ణానదిలో మరబోట్లు తిప్పుకునే విషయంపై పదేపదే ఘర్షనలు పడుతున్నారని చెప్పారు. పలుమార్లు హెచ్చరించినా ఎటువంటి మార్పులేదని తెలిపారు. వారిని మంగళవారం స్టేషన్ పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. ఈ విషయంపై ఇరువర్గాలకు చెందిన 12 మందిపై బైండోవర్ కేసులు నమోదుచేసి ఇన్‌చార్జ్ తహసీల్దార్ పెద్దన్న ముంగిట హాజరు పరిచామని వివరించారు. అనంతరం పూచికత్తుపై విడుదల చేశామని వెల్లడించారు.

ఆర్థిక సాయం

కొత్తపల్లి: మండలంలోని కొక్కెరంచ గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఈడిగ జగదీష్ గౌడు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసకున్న శాప్ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మంగళవారం ఆన్‌లైన్‌ద్వారా రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారని బాధితుడు జగదీష్ గౌడు తెలిపారు. తనను కష్టకాలంలో ఆదుకుంటున్న వీరికి ఎప్పుడు రుణపడి ఉంటానన్నాడు.

శనగ విత్తనాల మంజూరు

పగిడ్యాల: ఈ ఏడాది రబీ సీజన్ కింద మండలానికి 350 క్వింటాళ్ల శనగ విత్తనాలు మంజూరైనట్లు ఏఓ విజయ్‌జ్యోతుకుమార్ మంగళవారం తెలిపారు. క్వింటా ధర రూ. 8,100 కాగా సబ్సిడీ రూ. 3,240లు పోగా రైతు వాటా కింద రూ. 4,860లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. గరిష్టంగా ఒక రైతుకు 5 ఎకరాలకు శనగ విత్తనం 10 ప్యాకెట్లు అందజేస్తామన్నారు.

రహదారి సమస్య పరిష్కారం



జంగంపాడు గ్రామంలో వేసిన గ్రావెల్ రోడ్డు

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని జంగంపాడు గ్రామంలో 30 ఏళ్లుగా శ్మశానవాటికకు వెళ్లే రహదారి సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు శాప్ చైర్మన్ సిద్దార్థరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన అధికారులతో చర్చించి మట్టి రోడ్డును వేయించారు. దీంతో గ్రామస్తులు రహదారి ఏర్పాటుకు సహకరించిన సిద్ధార్థరెడ్డికి, ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, సర్పంచ్ జనార్దన్‌గౌడు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ షరీఫ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

సీసీ రోడ్డు నిర్మాణం

పాములపాడు: మండంలోని తుమ్మలూరు గ్రామ పంచాయతీ మజరా కృష్ణారావుపేట గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు సర్పంచు వరప్రసాద్ అన్నారు. మంగళవారం ముస్లిం మైనార్టీ కాలనీలో రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. ముందుగా జేసీబీ తో మట్టి తొలగింపు పనులు చేపట్టారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఉబేదుర్ రహిమాన్, అబ్బాస్మియ్యా, అబ్దుల్‌హై పాల్గొన్నారు.



చింతలపల్లిలో ఈసీజీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



చెలిమిల్లలో పౌష్టికాహార ప్రదర్శనను పరిశీలిస్తున్న సర్పంచు కోట్ల చంద్రారెడ్డి



గాజులపల్లెలో కేస్‌షీట్ అందజేస్తున్న ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని



పడమర ప్రాతకోటలో రోగులకు కేస్‌షీట్ పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ పుల్యాల దివ్య

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల చెంతకే వైద్యం
- ఎమ్మెల్యేలు తొగురు ఆర్థర్, శిల్పా చక్రపాణిరెడ్డి





బొల్లవరంలోని మెడికల్ క్యాంపులో మందులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్, కురుకుందలో బీపీ చెక్ చేయించుకుంటున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

నందికొట్కూరు రూరల్ : ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడం కోసం వైఎస్ జగనన్న ప్రభుత్వ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నూతన వైద్యశాలలు ఏర్పాటు చేయడంతో పాటు బోధనాస్పత్రులను బలోపేతం చేసి పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అనంతరం మెడికల్ క్యాంపులో రోగులకు టోకెన్‌లను అందజేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, అడిషనల్ డీఎంహెచ్ఓ శారద, వైద్యులు సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రాజశేఖర్ బాబు, ఎంపీడీవో శోభారాణి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షుకూర్, హౌసింగ్ డైరెక్టర్ రమాదేవి, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నతోనే రైతులకు భరోసా ఉంటుందని ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. మంగళవారం బొల్లవరం గ్రామంలో రైతులకు ప్రభుత్వం అందించిన సబ్సిడీ శనగ విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవో షేక్షావలి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు హరిసర్వోత్తమరెడ్డి, కాంతారెడ్డి, నాగభూషణంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై జగనన్న నిశిత దృష్టి

ఆత్మకూరురూరల్: ప్రజల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిశిత దృష్టి పెట్టారని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి స్పష్టం చేశారు. ఆత్మకూరు మండలం కురుకుంద గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో కేవలం 1048 జబ్బులను మాత్రమే చేర్చగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం 3600 రకాల జబ్బులను వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీలో చేర్చారన్నారు. గుండె పోటుకు గురైన వారికి అత్యవసరంగా వేయాల్సిన రూ.40వేల విలువ చేసే ఇంజెక్షన్‌ను సీహెచ్‌సీల్లో అందుబాటులో ఉంచారని, దీనిని రోగులకు ఉచితంగా వేస్తున్నారని అది జగన్ మోహన్ రెడ్డి మార్క్ ప్రజాసేవ అని ఎమ్మెల్యే కొనియాడారు. అంతకుముందు ఎమ్మెల్యే శిల్పా ఆరోగ్య సురక్ష శిబిరంలోని వివిధ కౌంటర్లను పరిశీలించారు. స్వయంగా బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. ఆ తరువాత పలువురికి కళ్లద్దాలు అందజేశారు. ఏనుగు కాలులా పెరిగిపోయిన బోదకాలుతో బాధ పడుతున్న వ్యక్తిని పరామర్శించి ఆయనకు తగు వైద్యం చేయించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ జి.శివశంకర రెడ్డి, సర్పంచ్ మాబూబీ, మార్కెట్ యార్డు చైర్మన్ బాలస్వామి, పార్టీ మండల అధ్యక్షుడు రాజమోహన్ రెడ్డి, వైద్యులు డాక్టర్ మోతీలాల్ నాయక్ ఎంపీటీసీలు రాజ్యలక్ష్మి, కలాం తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

మిడుతూరు: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారని నంద్యాల జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓ శారదబాయి అన్నారు. మంగళవారం మండలపరిధిలోని చింతలపల్లి గ్రామంలోని ఎంపీయూపీ స్కూలు మైదానంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును నిర్వహించారు. 310 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీఎస్ఎస్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తువ్వా లోకేశ్వరరెడ్డి, జనరల్ మెడిసిన్ సుమిత్ర రాఘవ, గైనకాలజిస్టు కుసుమ, డాక్టర్ రాజు, డాక్టర్ శివకుమార్ గౌడు తదితరులు పాల్గొన్నారు.

అందరి సురక్షితం కోసమే సురక్ష

పాములపాడు: ప్రజలందరూ ఆరోగ్య పరంగా సురక్షితంగా ఉండటం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్పంచు కోట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చెలిమిల్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు గులాబ్‌షా, మౌనిక, దీపిక, నాగపూజిత తదితరులు 354 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. మెరుగైన వైద్యం కోసం 10 మందిని రెఫర్ చేశారు. 90 మందికి కంటి అద్దాలకు నమోదు చేసుకున్నారు. నియోజకవర్గం ప్రత్యేకాధికారి రఘురాం, డిప్యూటీ డీఎంహెచ్ఓ కాంతారావునాయక్ శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపీకృష్ణ, ఈఓపీఆర్డీ శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం..జగనన్న ఆరోగ్య సురక్ష

పగిడ్యాల: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని జెడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పడమర ప్రాతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సర్పంచ్ పిట్టల శేషమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిబిరాన్ని నియోజకవర్గ ప్రత్యేక అధికారి రఘురాం తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. మెడికల్ క్యాంప్‌లో 600 మంది రోగులకు చికిత్స అందించి 10 మందిని మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేసినట్లు వైద్యులు డాక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణ, తహసీల్దార్ భారతి, డాక్టర్లు కృష్ణమూర్తి, రాజశేఖర్, అనిల్‌కుమార్, శ్వేత, ఎంఈఓ-2 మురళీమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంపూర్ణ ఆరోగ్యానికి

మహానంది: పేదల సంపూర్ణ ఆరోగ్యానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని మహానంది ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని అన్నారు. గాజులపల్లెలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, సీనియర్ నేత కొండా మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ చౌటుపల్లి నరసింహుడు, సర్పంచ్ గడ్డం చంటి పాల్గొన్నారు. డాక్టర్ వెంకటరెడ్డితో పాటు పలువురు వైద్యులు 482 మందికి వైద్యపరీక్షలు చేశారు.

సంతజూటూరులో..

బండి ఆత్మకూరు మండలం సంతజూటూరులో ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ప్రారంభించారు. శిబిరంలో డాక్టర్ భావన, డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ దినేష్‌కుమార్ 365 మందికి వైద్యసేవలు అందించారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

వెలుగోడు: పేద ప్రజలకు ఇంటి వద్దే మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం అబ్దుల్లాపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరాన్ని డీఎం అండ్ హెచ్‌వో వెంకటరమణ పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ జేసీఎస్ కన్వీనర్ పక్కూర్ బాషా, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కర్నూలుకు రెఫర్ చేశారు



వెన్నునొప్పితో 6 సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నా. చాలాచోట్ల చూపించుకున్నాను. చాలా డబ్బులు ఖర్చు చేశా. అయినా నొప్పి నుంచి ఉపశయపనం కలుగలేదు. వైద్య శిబిరంలో వైద్యులు పరీక్షించి ఎంఆర్ఐ చేయించుకోవాలని కర్నూలు పెద్దాసుపత్రికి రెఫర్ చేశారు. నా భార్యకు కాళ్లనొప్పులు ఉన్నాయి. డాక్టర్ పరీక్ష చేసి థైరాయిడ్ ఉందని చెప్పారు. 3 నెలలకు మందులిచ్చారు. మా గ్రామానికి వచ్చి స్పెషలిస్టు డాక్టర్లు వైద్య పరీక్షలు చేయడం మాకు గొప్ప అవకాశంగా భావిస్తున్నాం. – గణేష్, కవిత, చెలిమిల్ల

గర్భసంచి సమస్య అని చెప్పారు



గర్భసంచి సమస్య ఉందని డాక్టరు మేడమ్ చెప్పారు. చాలా సంవత్సరాల క్రితం ఆపరేషన్ చేయించుకున్నాను. మళ్లీ నొప్పి ఉంది బయటకు వెళ్లి చూపించుకునేందుకు డబ్బులు కావాలి, నేను చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాను. మా ఊరికి డాక్టర్లు రావడంతో పరీక్షించి సమస్యను తెలిపారు, మందులు ఇచ్చారు. ఒక రకం మాత్రలు లేవని ఆత్మకూరులో ప్రభుత్వ ఆసుపత్రికి చీటీ రాసిచ్చారు. అక్కడ ఉచితంగా ఇస్తారని చెప్పారు. – రాములమ్మ, చెలిమిల్ల

పైసా ఖర్చు లేకుండా రక్త పరీక్షలు చేశారు



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంచి కార్యక్రమం. గ్రామాల్లోకే స్పెషలిస్టు వైద్యులు వచ్చి చికిత్సలు చేయడం ఆనందంగా ఉంది. మా పాప జోత్స్నకు జ్వరం రాగా రక్త పరీక్షలు చేయించాను. ఈ పరీక్ష చేయించడం కోసం నందికొట్కూరు లేదా కర్నూలుకు వెళ్లి ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు వెచ్చించి చేయించాల్సి వచ్చేది. ఇప్పుడా అవసరం లేకుండానే పైసా ఖర్చు లేకుండా ఉచితంగా రక్త పరీక్ష చేశారు. ఇది చాలా మంచి కార్యక్రమం.

– సరస్వతి, పడమర ప్రాతకోట

ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలి



బండిఆత్మకూరు స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ రఘువీర్‌రెడ్డి

మహానంది: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల పోలీసులు మర్యాదపూర్వకంగా మెలగాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి సూచించారు. బండిఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీఐ రవీంద్ర, ఎస్ఐ మల్లికార్జునలతో కలిసి వివిధ రికార్డులను పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ అనుమానాస్పద మృతి, హత్య, లైంగిక, వరకట్న వేధింపులు లాంటి కేసుల దర్యాప్తులో అలసత్వం లేకుండా వేగవంతంగా చేయాలన్నారు.

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

నందికొట్కూరు: ఆపదలో ఉన్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. నందికొట్కూరు పట్టణానికి షేక్ న్యామతున్‌బీ ఆరోగ్య వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.1. 30 లక్షలు, జూపాడుబంగ్లా మండలంలోని తరిగోపుల గ్రామానికి వెంకటేశ్వర్లుకు రూ. 63 వేలు మంజూరు కాగా మంగళవారం పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అండగా నిలిచేందుకే సీఎం రిలీఫ్ ఫండ్ పథకం అమలు చేస్తుందని తెలిపారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

జూపాడుబంగ్లా: ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న వ్యక్తి ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ స్వయంగా ఆసుపత్రికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసి మానవత్వం చాటుకున్నారు. మండలంలోని తరిగోపుల గ్రామానికి చెందిన కురువ వెంకటేశ్వర్లు ఆరోగ్యం బాగోలేక కర్నూలుల్లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా రూ.63వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు చెక్కును ఎమ్మెల్యే ఆర్థర్ తీసుకొని కర్నూలులో బాధితుడు చికిత్సపొందుతున్న ఆసుపత్రికి వెళ్లి స్వయంగా అందజేశారు. బాధితుడు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఆర్థర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



కర్నూలు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న కురువ వెంకటేశ్వర్లుకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

నేడు తమ్మడపల్లె విలేజ్ హెల్త్‌క్లినిక్ ప్రారంభోత్సవం

మహానంది: తమ్మడపల్లె గ్రామంలో రూ. 17.50లక్షలతో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రారంభిస్తారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొమ్మా మహేశ్వరరెడ్డి మంగళవారం తెలిపారు. అలాగే గ్రామంలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

మహానంది: ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ క్రీడాపోటీల్లో అండర్-14, అండర్-17 వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కస్తూర్బా ప్రిన్సిపాల్ దాక్షాయని తెలిపారు. తమ పాఠశాల నుంచి పవిత్ర, జెడ్పీ పాఠశాల నుంచి స్వరూపరాణి ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

పింఛన్ల పంపిణీలో పాములపాడు ఫస్ట్

పాములపాడు: వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్ల పంపిణీలో జిల్లాలో పాములపాడు మొదటి స్థానంలో ఉన్నట్లు ఎంపీడీఓ గోపీకృష్ణ తెలిపారు. మంగళవారం యన మాట్లాడుతూ మండలంలో 5,956 పింఛన్లు ఉన్నాయని ఇప్పటి వరకు 5,730 మందికి నగదు పంపిణీ చేయగా 226 మందికి అందజేయాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 96.21 శాతం పంపిణీ జరిగిందని చెప్పారు. జూపాడుబంగ్లా 2వ స్థానం, నందికొట్కూరు 7వ స్థానం, మిడుతూరు 8వ స్థానం, కొత్తపల్లి 14వ స్థానం, పగిడ్యాల 16వ స్థానంలో, నందికొట్కూరు అర్బన్ 22వ స్థానంలో ఉన్నాయి

నంద్యాల వెళ్లి పింఛన్ అందజేత

కొత్తపల్లి: నందికుంట సచివాలయం పరిధిలోని బావాపురం గ్రామాని వెంకటరెడ్డికి కొన్నిరోజుల క్రితం యాక్సిడెంట్‌కు గురై కాలువిరిగింది. ప్రస్తుతం నంద్యాలలో బంధువుల దగ్గర ఉంటున్నాడు. వలంటీర్లు నాగలక్ష్మీ, ప్రవీణ్ నంద్యాలకు వెళ్లి ఆయనకు వృద్ధాప్య పింఛన్ రూ.2750 లను పంపిణీ చేశారు.



నంద్యాలలో వెంకటరెడ్డి వేలిముద్రలు తీసుకుంటున్న వలంటీర్లు

రూ.19 కోట్లతో ఆసుపత్రుల అభివృద్ధి

- ఎథిక్స్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- ఆత్మకూరు, వెలుగోడు సీహెచ్‌సీ భవనాల ప్రారంభం
- వెలుగోడు సీహెచ్‌సీని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతానని హామీ





వెలుగోడు సీహెచ్‌సీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి , ఆత్మకూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఆత్మకూరురూరల్: శ్రీశైలం నియోజకవర్గంలో రూ.19 కోట్లతో ఆసుపత్రులను అభివృద్ధి చేయడం జరిగిందని రాష్ట్ర అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. ఆత్మకూరు పట్టణంలో మంగళవారం 30 పడకల సీహెచ్‌సీ ఆసుపత్రి నూతన భవనాన్ని ఆ యన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్య, వైద్యానికి ఇచ్చిన ప్రాముఖ్యత స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఏ పార్టీ అధినేత ఇవ్వలేదన్నారు. నియోజకవర్గంలో నాడు - నేడులో భాగంగా వెలుగోడు, ఆత్మకూరు, వేల్పనూరు తదితర ప్రాంతాల్లో రూ.19 కోట్లతో నూతన భవనాలు నిర్మించామన్నారు. బూతులు తప్ప నీతులు మాట్లాడని మాజీ ఎమ్మెల్యే స్వగ్రామం వేల్పనూరులో కూడా రూ.2కోట్లతో ఆసుపత్రి నూతన భవనాలు నిర్మించామని చెప్పారు. ఆత్మకూరు సీహెచ్‌సీని వైద్యులు ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దాలన్నారు. ఇన్ పేషంట్లకు సొంత నిధులతో అన్నదానం చేస్తానని తెలిపారు.

సమగ్ర సర్వేతోనే భూ సమస్యల పరిష్కారం

ఎన్నో ఏళ్లుగా పేరుకు పోయిన భూ సంబంధ సమస్యలు జగనన్న సమగ్ర భూ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం కృష్ణాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన రైతులకు భూ హక్కు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నియోజక వర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఆసియా మారూఫ్, జెడ్పీటీసీ శంకరరెడ్డి, ఎంపీపీ నల్లకాల్వ తిరుపాలమ్మ, సర్పంచ్ సంధ్యారాణి, నాయకులు బాలస్వామి, పువ్వాడి భాస్కర్, రాజమోహన్ రెడ్డి, సయ్యద్ మీర్, వైద్యాధికారులు డాక్టర్ రాయుడు, డాక్టర్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

ఊర్లోనే మెరుగైన వైద్యం అందించాన్నదే లక్ష్యం

వెలుగోడు: వైద్యం కోసం ఎవరూ వేరే ప్రాంతాలకు వెళ్లకుండా ఊర్లోనే మెరుగైన వైద్యం అందించాలన్నదే లక్ష్యమని ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. పట్టణంలో రూ.6.10 కోట్ల నిధులతో నిర్మించిన 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్, మిషనరీలను పరిశీలించి, వాటి పనితీరును డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ప్రాంతం నుంచి ఎంతో మంది పాలకులు ఎదిగినా, వైద్యం గురించి ఆలోచించలేదన్నారు. ఏదైనా జబ్బు చేస్తే నంద్యాల, కర్నూలు లాంటి పట్టణాలకు పరుగులు తీయాల్సి వచ్చేదన్నారు. ఇలాంటి పరిస్థితులు రాకూడదనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్ స్ఫూర్తితో నియోజకవర్గంలో ఆసుపత్రుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చానని చెప్పారు. సీహెచ్‌సీలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. వారం రోజుల్లో ఇక్కడే కాన్పులు కూడా ప్రారంభిస్తారని చెప్పారు. ఒకేసారి 65 రకాల పరీక్షలు చేసే యంత్రం ఆసుపత్రిలో ఉందని, గంటలోనే ఫలితాలు వస్తాయన్నారు. భవిష్యత్‌లో సీహెచ్‌సీని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతానని, మార్చురీ గది ఏర్పాటు, ఆసుపత్రి ప్రాంగణంలో సీసీ రోడ్డు, షెడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

చట్టం ముందు అందరూ సమానమే

చట్టం ముందు అందరూ సమానమే అని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. చంద్రబాబు 36 కేసుల్లో స్టేలు తెచ్చుకుని కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. గతంలో అక్రమ కేసులు పెట్టించి వైఎస్ జగన్‌ను అరెస్టు చేయించలేదా? ఆయనకు తల్లి, పిల్లలు, భార్య లేరా అని నిలదీశారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, డీఎంఅండ్‌హెచ్ఓ వెంకటరమణ, పార్టీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ వేల్పుల జయపాల్, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సులేమాన్, ఎంపీటీసీలు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లమలలో భక్తుల వస్తువులు లభ్యం

మహానంది: మహానందీశ్వరుడి భక్తుల బ్యాగులను దోచుకెళ్లిన దారిదోపిడీ దొంగలు వస్తువులను నల్లమలలో పడేశారు. మహానంది నుంచి ఎంసీ ఫారం వెళ్లే మార్గంలోని మారెమ్మ గుడి ఎదురు నుంచి నల్లమలలోని ఉసిరిక ప్లాంట్ల సమీపంలో పడేసిన బ్యాగులు, వస్తువులను పోలీసులు మంగళవారం గుర్తించారు. త్వరలోనే దారిదోపిడీ దొంగలను పట్టుకుంటామని మహానంది ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్ స్పష్టం చేశారు.

హైవే పనులు అడ్డుకోవద్దు


జూపాడుబంగ్లా: కలెక్టర్ ఉత్తర్వుల మేరకు నేషనల్ హైవే 340సీ రోడ్డు నిర్మాణం పనులను అడ్డుకోవడం చట్టరీత్యా నేరమవుతుందని నందికొట్కూరు రూరల్ సీఐ విజయభాస్కర్ తెలిపారు. జూపాడుబంగ్లాలో చేపట్టిన హైవే నిర్మాణ పనులను కొంత మంది రైతులు అడ్డుకుంటున్నారనే విషయం తెలుసుకొన్న సీఐ.. ఎస్ఐ మారుతిశంకర్‌తో కలిసి సంఘటనా ప్రాంతానికి చేరుకొని రైతులను సముదాయించారు. పొలాల్లో పంటలున్నందున పంటలు నూర్పిడి చేసుకునేందుకు కాస్త సమయం ఇచ్చి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని రైతులు కోరారు. చేతికందిన పంటలు నూర్పిడి చేసుకునేందుకు రెండు, మూడు రోజుల కంటే అధిక సమయం ఇవ్వమని అలోగా పంటలు నూర్పిడి చేసుకోవాలని పీఎస్‌కే కంపెనీ జీఎం నరసింహులు రైతులకు సూచించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

మహానంది: ఎరువుల దుకాణదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, షాపులు సీజ్ చేసేందుకు వెనుకాడబోమని ఏఓ నాగేశ్వరరెడ్డి హెచ్చరించారు. గాజులపల్లెలోని ఎరువులు, పురుగుల మందు దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు.

పాములపాడు: మందుల దుకాణాల్లో రికార్డుల నిర్వహణ తప్పనిసరి అని ఏఓ ఫణీశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పురుగుల మందుల దుకాణాన్ని తనిఖీ చేశారు. రసాయన మందులను, స్టాకు వివరాలను పరిశీలించారు.

'శ్రీశైలం మహాదివ్యలింగ స్వరూపం'



ప్రవచనం వినిపిస్తున్న సామవేదం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలమే మహాదివ్యలింగ స్వరూపమని, ఒక్క స్వామివార్ల దర్శనమే అనేక జన్మల భాగ్యం వలన లభిస్తుందని , సర్వశక్తి స్వరూపిణీ పరాశక్తి అయిన శ్రీభ్రమరాంబాదేవి, బ్రహ్మ, గణపతి, కుమారస్వామి, ఇంద్రాది దేవతలు కొలువై ఉన్నారని సామవేదం షణ్ముఖశర్మ తెలిపారు. శ్రీశైలమహాక్షేత్రంలో హిందూ ధర్మప్రచారంలో భాగంగా సామవేదం షణ్ముఖశర్మ వారిచే నిర్వహిస్తున్న బ్రహ్మశ్రీ 'శ్రీశైల మహిమా విశేషాలు' ప్రవచన కార్యక్రమం మూడవ రోజు కూడా కొనసాగింది.